క్లుప్తంగా

వైఎస్సార్ సీపీకి మరోసారి పట్టం కట్టండి



ప్రచారం చేస్తున్న రంగారెడ్డి, తిరుపతిరెడ్డి

మార్కాపురం రూరల్: వైఎస్సార్ సీపీకి ప్రజలు ఓట్లేసి మరోసారి పట్టం కట్టాలని మాజీ జెడ్పీటీసీ జవ్వాజి రంగారెడ్డి, జిల్లా నాయకులు బట్టగిరి తిరుపతిరెడ్డి అన్నారు. మండలంలోని దరిమడుగులో రెండు రోజుల నుంచి వారు ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 13న జరిగే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మంచి జరిగిందని, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్ సీపీకి ఓట్లేసి గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయా గ్రామాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం



గనివానిపాడులో ప్రచారం చేస్తున్న బూత్ కమిటీ సభ్యులు

కొనకనమిట్ల: మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల విజయాన్ని కాంక్షిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం సాయంత్రం మండలంలోని గనివానిపాడు, నాగంపల్లి గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులు ఇంటింటా ప్రచారం చేపట్టారు. అందరికీ అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే అన్నా, చెవిరెడ్డిలను గెలిపిస్తే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండదండలతో నియోజకవర్గ రూపురేఖలు మారతాయని ఆయా గ్రామాల సర్పంచ్‌లు పావులూరి లక్ష్మీసాంబ వెంకటేశ్వర్లు, తాతిరెడ్డి చిన వెంకటరెడ్డి, పెదవెంకటరెడ్డి అన్నారు. ప్రచార కార్యక్రమంలో మండల బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమానికి జగనన్న ప్రాధాన్యం



ప్రచారం చేస్తున్న మహిళలు

పొదిలి: మహిళా సంక్షేమం, రక్షణ కోసం జగనన్న తగు ప్రాధాన్యం ఇచ్చారని, మళ్లీ సీఎం చేసుకోవటం ద్వారా జగనన్న రుణం తీర్చుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు దోర్నాల వరలక్ష్మమ్మ కోరారు. మంగళవారం పట్టణంలోని 16వ వార్డులో స్థానిక మహిళలతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా రాంబాబు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కరరెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తాత సింధూరి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి ఓటెయ్యాలి



ఎన్నికల ప్రచారం చేస్తున్న అరుణారెడ్డి

అర్ధవీడు (బేస్తవారిపేట): వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలని ఆ పార్టీ గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరి అరుణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాగుటూరు, లక్ష్మీపురం గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా కేపీ నాగార్జునరెడ్డి, ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీపీ వెంకట్రావ్, జెడ్పీటీసీ చెన్ను విజయ, సొసైటీ బ్యాంక్ అధ్యక్షుడు ఏ.కేశవరెడ్డి, నాయకులు అశోక్‌రెడ్డి, శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

329 మద్యం బాటిళ్ల పట్టివేత

బేస్తవారిపేట: మండలంలోని పిటికాయగుళ్ల సమీపంలో పొలాల్లో 329 మద్యం క్వార్టర్స్ బాటిళ్లను ఎస్సై నరసింహారావు మంగళవారం పట్టుకున్నారు. మద్యం నిల్వ చేశారనే సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు మద్యం బాటిళ్లు దాచి ఉంచడంతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.

కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ అండ

● ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు



వైఎస్సార్ సీపీలో చేరిన యువకులతో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు

మార్కాపురం: కార్యకర్తలకు వైఎస్సార్ సీపీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని 18వ వార్డులో టీడీపీకి చెందిన 30 మంది యువకులు అన్నా రాంబాబు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. 18వ వార్డు కౌన్సిలర్ కరీముల్లా, టి.వెంకటరావు, బెల్లంకొండ గోపి, కంభం వెంకటరమణల ఆధ్వర్యంలో వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తొలి ఓటు వచ్చిన పలువురు తమ మొదటి ఓటును ఎమ్మెల్యే రాంబాబుకు వేస్తామని చెప్పారు. జగనన్న చేపట్టిన పథకాలు నచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల గెలుపునకు అహర్నిశలూ కృషి చేస్తామని తెలిపారు. వైఎస్సార్ సీపీ సంక్షేమ పథకాలను ప్రతి గడపలో వివరిస్తామని వారు హామీ ఇచ్చారు. ఏనుగుల సాయి, ఏనుగుల శివ, ఏనుగుల ప్రవీణ్, భూపని కిరణ్, ఈపీ వెంకట, సాయి, అశోక్, శివారెడ్డి, శేఖర్, అజయ్, విష్ణు, మాలాలీ, హరి, కాశీ, మహేంద్ర, మహేష్, ఉమామహేష్, శివ, గోపి, ఇమ్రాన్ వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో ఉన్నారు.

జనసేన, టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక



జనసేన, టీడీపీ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రావణి వెంకటేశ్వర్లు

పొదిలి: పట్టణానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకురాలు శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనసేన, టీడీపీ నుంచి 15 కుటుంబాలు మంగళవారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి శ్రావణి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయిరాజేశ్వరరావులు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పోకల కోటేశ్వరరావు, పుల్లలచెరువు దుర్గారావు, శేఖర్, పాలిశెట్టి రంగారావు, చక్కా సుబ్బారావు, నందు మల్లికార్జున, సూరిశెట్టి ఆంజనేయులు, ముని పెదరామయ్య, షేక్ బాషా, గుంటి రామకృష్ణ, గుంటి శ్రీనివాసులు ఉన్నారు. జగనన్న పరిపాలన నచ్చి వైఎస్సార్ సీపీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు రబ్బానీ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి ఓబులేరెడ్డి మద్దతు



ఎమ్మెల్యే కేపీకి మద్దతు తెలిపిన ఓబులేరెడ్డి

గిద్దలూరు రూరల్: గిద్దలూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డికి ఓబులేరెడ్డి విద్యా సంస్థల అధినేత కందుల ఓబులేరెడ్డి మంగళవారం తన మద్దతు తెలియజేశారు. ఈ మేరకు పట్టణంలోని ఎమ్మెల్యే కేపీ నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఓబులేరెడ్డి మాట్లాడుతూ పార్టీ విజయానికి తమ వంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వేయించి జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, ఎక్కంటి రామిరెడ్డి, రాజారావు, శేషయ్య, వెన్న శేషిరెడ్డి, గంట అల్లురెడ్డి, ఉడుముల తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం రూరల్: 2024–25 విద్యా సంవత్సరంలో గిరిజన బాలికల గురుకుల పాఠశాలల్లో వివిధ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ కె.నాగమల్లేశ్వరి, శివకుమారిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి

బేస్తవారిపేట: మండలంలోని పాపాయిపల్లెకు చెందిన గొర్రె సుబ్బయ్య(77) వడదెబ్బతో మంగళవారం మృతి చెందాడు. రెండు రోజులుగా వడదెబ్బ తగలడంతో బేస్తవారిపేట, కంభం వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నాడు. పరిస్థితి విషమించి సుబ్బయ్య మృతి చెందాడు. మృతుడికి భార్య వెంకటమ్మ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

జంగంగుంట్లలో వైఎస్సార్ సీపీ ప్రచారం



ఎన్నికల ప్రచారం చేస్తున్న కోమలారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు

కంభం: మండలంలోని జంగంగుంట్లలో మంగళవారం సాయంత్రం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మరదలు కోమలతారెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జునరెడ్డి, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. సర్పంచ్ మాసాని సుజాత, ఎంపీటీసీ పాలగిరి శ్రీదేవి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, ఎంపీపీ భర్త చేగిరెడ్డి ఓబులేరెడ్డి, మండల కన్వీనర్ గొంగటి చెన్నారెడ్డి, నబ్బసాని సాంబశివారెడ్డి, ఆశీర్వాదం, శేఖర్, రామిరెడ్డి, శరభారెడ్డి, హనుమారెడ్డి, హరిబాబు, కృష్ణయ్య, ఉప సర్పంచి కల్లె వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు. కంభం పట్టణంలో బూత్‌ల్లో స్థానిక నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు.

మాదిగ మహాసేన మద్దతు వైఎస్సార్ సీపీకే



విలేకరులతో మాట్లాడుతున్న ప్రేమ్‌కుమార్, పక్కన ఇతర నాయకులు

మార్కాపురం టౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాదిగ మహాసేన సంపూర్ణ మద్దతు ఇస్తోందని ఆ సంఘ అధ్యక్షుడు కొరిటిపాటి ప్రేమ్‌కుమార్ అన్నారు. మంగళవారం మార్కాపురం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబుకు, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు తాము పూర్తిగా మద్దతు ప్రకటిస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించారని, విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చి నాణ్యమైన పాలన అందించారని పేర్కొన్నారు. అంతేకాకుండా మాదిగ మహిళకు హోమ్ మినిస్టర్ పదవి ఇచ్చి సీఎం మాదిగల పక్షపాతి అని మరోసారి రుజువు చేశారని అన్నారు. పలు శాఖల్లో కీలక పదవులను మాదిగలకే ఇచ్చారని చెప్పారు. మాదిగ మహాసేన జిల్లా అధ్యక్షుడు సింగెపోగు రాజారావు, సింగెపోగు సుబ్బయ్య, సింగెపోగు ప్రేమానందం, పులుకూరి ఆశీర్వాదం, రెడ్డెపోగు నాగరాజు, రాయల తిమోతి, సింగెపోగు జోసెఫ్ రాజు, జె.చిన్నబాబు, దారివేముల దానియేలు, పల్నాడు జిల్లా మాదిగ మహాసేన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి కూచిపూడి గోపి, దొప్పలపూడి యలమంద, పత్తిపాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు కొదమల వినయ్ పాల్గొన్నారు.

17 మంది వలంటీర్ల రాజీనామా



రాజీనామా పత్రాలు అందజేస్తున్న దేకనకొండ వలంటీర్లు

కురిచేడు: మండలంలోని పలు గ్రామ సచివాలయాలకు చెందిన 17 మంది వలంటీర్లు మంగళవారం తమ పదవులకు రాజీనామా చేశారు. పడమర గంగవరం సచివాలయం నుంచి ఏడుగురు వలంటీర్లు, దేకనకొండ గ్రామ సచివాలయం నుంచి 10 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. వారి రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ సుదర్శనానికి అందజేశారు. రాజీనామా చేసిన వారిలో ధనిరెడ్డి యోగేశ్వరరెడ్డి, దేకొట్టి శ్రీను, చిన్నకత్తి ఆదిలక్ష్మి, గూడూరి లక్ష్మణ్‌బాబు, మావం సుబ్బారావు, దాసరి కృపావతి, గూడూరి బ్యూల, పి.నరసింహారెడ్డి, ఎస్.ఇసాక్, ఏ.రజని, టి.సుభాషిణి, వై.ఏసోబు, ఎస్.కోటేశ్వరమ్మ, ఎం.బాలచందర్, ఏ.కృష్ణారెడ్డి, పి. చంద్రశేఖర్‌రెడ్డి, వై.కోటేశ్వరరావు ఉన్నారు.



వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న అన్నా దుర్గాకుమారి, అనూష, సౌజన్య

ఎమ్మెల్యేగా ఒక్క ఛాన్స్ ఇవ్వండి

మార్కాపురం: ఎమ్మెల్యేగా అన్నా రాంబాబుకు ఒక్క ఛాన్స్ ఇచ్చి మార్కాపురం అభివృద్ధికి తోడ్పడాలని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు సతీమణి అన్నా దుర్గాకుమారి, కోడలు అనూష, కూతురు సౌజన్యలు ప్రజలను కోరారు. ఈ నెల 13న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అన్నా రాంబాబును, ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించుకుందామన్నారు. మంగళవారం పట్టణంలో 33వ బ్లాక్ పరిధిలో వారు ఎన్నికల ప్రచారం చేశారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోనే తన భర్త అన్నా రాంబాబు రాజకీయాల్లోకి వచ్చారన్నారు. 2024 మానిఫెస్టోలో ఉన్న పథకాలు పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అభ్యర్థులను గెలిపించి మరోసారి సంక్షేమ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ప్రజలను కోరారు. ప్రచారంలో తర్లుపాడు జెడ్పీటీసీ వెన్న ఇందిర హనుమారెడ్డి, వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, దారివేముల హర్షిత, దొడ్డ భాగ్యలక్ష్మి, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి, మాజీ ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, రోజ్ లిడియా, పట్టణ మహిళా అధ్యక్షురాలు కాల్వ దుర్గ, నాలి రజనీ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని మళ్లీ గెలిపిద్దాం..



ప్రచారం చేస్తున్న ఇస్మాయిల్, మగ్బుల్ బాషా

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ జెండాను మళ్లీ సగర్వంగా ఎగిరేద్దామని పార్టీ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్ అన్నారు. మంగళవారం ఆయన అన్నా రాంబాబు విజయం కోసం ఏఎంసీ డైరెక్టర్ డాక్టర్ మగ్బుల్ బాషా, కరీంబాషా, కరీముల్లా తదితరులతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటును అన్నా రాంబాబు, డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలకు వేసి గెలిపించాలని కోరారు. మార్కాపురం వైఎస్సార్ సీపీ టిక్కెట్ దయ, దాతృత్వం, మంచితనం కలిగిన అన్నా రాంబాబుకు ఇచ్చారన్నారు. 2019 ఎన్నికల్లో గిద్దలూరు అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తర్వాత భారీ మెజారిటీ సాధించిన ప్రజాప్రతినిధి అన్నా రాంబాబు అన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ లబ్ధి పొందారని, ఆ విషయాన్ని ప్రతి గడపకు తీసుకెళ్లాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ రెండు ఓట్లను వైఎస్సార్ సీపీకి వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. దాండ్‌బాషా, ఆసిఫ్‌ఖాన్ పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి



వెలిగండ్ల వాసులతో మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

కొనకనమిట్ల: అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఎన్నికల నియమాలను తూచా తప్పకుండా పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని పొదిలి సీఐ మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం కొనకనమిట్ల, వెలిగండ్ల గ్రామాల్లో ఆయన ఎస్ఐ మాధవరావుతో కలిసి ప్రజలకు శాంతి భద్రతలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలు ఎలాంటి గొడవలు లేకుండా, క్షణికావేశాలకు వెళ్లకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలన్నారు. ముందుగా పీఆర్పీ పోలీసులతో గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

సంక్షేమాన్ని గెలిపించుకుందాం..

దొనకొండ: ముఖ్యమంత్రి ప్రజలకు అందించే సంక్షేమ పథకాలను గెలిపించుకుని జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామని వైఎస్ఆర్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం గ్రామంలో మంగళవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. దర్శి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించుకుందామని ఓటర్లను కోరారు. ఓటర్లకు ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఎంపీటీసీ మందగిరి ఆంటోబాబు, మాజీ ఎంపీటీసీ హెం.ఆంజనేయులు, కె.వెంకటేశ్వర్లు, మేకల చిన్న గురవయ్య, యోగి రాములు, దేవండ్ల వెంకటరాములు, ఏడుకొండలు, వెంకటేశ్వర్లు, వెంకటయ్య పాల్గొన్నారు.